

మిర్తి బట్టి పనులు పరిశీలన

ప్రజాశక్తి - శ్రీకాకుళం

నగరంలోని వ్యర్థ జలాలు ప్రవహించేందుకు వీలుగా నిర్వహిస్తున్న మిర్తిబట్టి పూడికతీత పనులు చురుగ్గా సాగుతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు చేపడుతున్న ఈ పనులను కమిషనర్ డి.వి.విప్రసాదరావు మంగళవారం పరిశీలించారు. మిర్తి బట్టిలో అనేక చోట్ల ఆక్రమణలు, పూడుకుపోవడం, ముళ్ల పొదలు, గుర్రపు డెక్క వంటి వ్యర్థాలు పేరుకుపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని, అందువల్ల తాత్కాలికంగా పొదలు, గుర్రపు డెక్క తొలగిస్తామని తెలిపారు. మురుగునీరు వెళ్లడానికి ఎక్కడా అడ్డంకులు లేకుండా పనులు చేపట్టాలన్నారు. ఎక్కడైనా ఆక్రమణలు ఉన్నట్టు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో పాటు ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

నిధులున్నా నిర్లక్ష్యం ఎందుకు?

- ప్రాజెక్టు పనుల జాప్యంపై మంత్రుల అసంతృప్తి
- ఏజెన్సీలకు నోటీసులు ఇవ్వాలి : మంత్రి నిమ్మల రామానాయుడు
- కోర్టు అనుమతితో షట్టర్ల స్వాధీనం : మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

వంశధార ప్రాజెక్టుకు డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు నిధులున్నా, పనులు నెమ్మదిగా ఎందుకు సాగుతున్నాయని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి కలెక్టరేట్‌లో నీటిపారుదలశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. 88వ ప్యాకేజీలో 90 శాతం పనులు పూర్తయినా భూసేకరణలో జాప్యం, పరిహారం చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోవడంపై మంత్రి రామానాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ఆలస్యం చేస్తున్న ఏజెన్సీలకు తక్షణమే నోటీసులు జారీ చేసి, టెండరు నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

నేరడి సైడ్‌వియర్ వద్ద పేరుకుపోయిన ఇసుక మేటలను వెంటనే తొలగించి, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా హిరమండలం రిజర్వాయర్‌కు నిరంతరాయంగా నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒడిశాతో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. హిరమండలం గొట్టాబ్యారేజీ వద్ద ఎత్తిపోతల పథకం పూర్తయితే 12 టిఎంసిల నీరు హిరమండలం రిజర్వాయర్‌కు తరలించవచ్చునన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు సంబంధించి రూ.145 కోట్ల విలువైన పనుల్లో రూ.22 కోట్ల పనులు పూర్తయ్యాయని, బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన మాట్లాడుతూ నిధులు విడుదల చేస్తామని చెప్పారు. గొట్టాబ్యారేజీ అప్రాన్ పనుల కోసం రూ.12.81 కోట్ల టెండర్లను వెంటనే పిలవాలని ఆదేశించారు.

కోర్టు అనుమతితో షట్టర్ల స్వాధీనం

వంశధార ఎడమ ప్రధాన కాలువ సామర్థ్యం 2,480 క్యూసెక్కులు అయినా ప్రస్తుతం 1800 క్యూసెక్కుల నీరు మాత్రమే అందుతోందని అధికారులు వివరించారు. 104 కిలోమీటర్ల మేర ఉన్న ఈ కాలువను ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. షట్టర్ల కుంభకోణంపై చర్చ సందర్భంగా, కోర్టు అనుమతి పొంది వెంటనే షట్టర్లను స్వాధీనం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. రేగులపాడు ఆఫ్‌షోర్ రిజర్వాయరు ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాల్లోని 108 గ్రామాలకు సాగునీరు అందుతుందని, ఇప్పటివరకు 45 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. భూసేకరణ సమస్యల పరిష్కారానికి స్థానికులతో చర్చలు సాగుతున్నాయని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వివరించారు.



టెక్కలి రూరల్ : మదనగోపాల సాగరాన్ని పరిశీలిస్తున్న మంత్రులు రామానాయుడు, అచ్చెన్నాయుడు

నాగావళి - వంశధార నదుల అనుసంధానం వేగవంతం

నాగావళి - వంశధార నదుల అనుసంధాన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు. నారాయణపురం ఆయకట్టు కింద 33 కిలోమీటర్ల హై లెవల్ కెనాల్ నిర్మించి ఐదు వేల ఎకరాలకు కొత్తగా నీరు అందించవచ్చని చెప్పారు. పైడిభీమవరం పారిశ్రామికవాడకు సాగునీటి ప్రాజెక్టుల నుంచి నిరంతరాయంగా నీటి సరఫరా ఉండేలా చొరవ చూపాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు కోరారు.

కళింగపట్నం, అంబల్లవలస ఎత్తిపోతల పథకాల పనులు పూర్తి చేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. సమావేశంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, ఇంజినీర్ చీఫ్ వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ నార్త్ కోస్ట్ చీఫ్ ఇంజినీర్ రామ్‌గోపాల్, డిఆర్‌ఒ వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ ఇఇ పొన్నాడ సుధాకరరావు, వంశధార ఎస్‌ఇ తిరుపతిరావు, పలు విభాగాలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మదనగోపాల సాగరం పరిశీలన

టెక్కలి రూరల్ : టెక్కలి సమీపంలోని మదన గోపాలసాగరాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పరిశీలించారు. మదనగోపాల సాగరం విస్తీర్ణం, ఆయకట్టు వివరాలను ఇరిగేషన్ ఇఇ శేఖర్ వివరించారు. సాగరం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి రామానాయుడు ఆదేశించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని జలవనరుల మంత్రిని అచ్చెన్నాయుడు కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, టిడిపి మండల అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, నాయకులు ఎల్.ఎల్ నాయుడు, బగాది శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిరియా విజయ

'ఉపాధి' చెల్లింపుల్లో జాప్యం ఎందుకు?

- నీటిఎద్దడి నివారణ చర్యలపైనా అలసత్వం
- జెడ్‌పి స్థాయీ సంఘ సమావేశాల్లో సభ్యుల ధ్వజం
- శాఖల మధ్య సమన్వయంతోనే అభివృద్ధి
- జెడ్‌పి ఛైర్‌పర్సన్ పిరియా విజయ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో పెద్దఎత్తున ఉపాధి హామీ పనులు చేపట్టడం అభినందనీయమే అయినా నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం వల్ల కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. వీటితో పాటు మెటీరియల్ కాంపోనెంట్ పనులకు చెల్లింపులు ఏ స్థితిలో చెప్పాలన్నారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో స్థాయీ సంఘ సమావేశాలు జెడ్‌పి ఛైర్‌పర్సన్ పిరియా విజయ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. డ్వామా పీడీ సుధాకరరావు అజెండాలోని అంశాలను వివరిస్తుండగా, ఎమ్మెల్యే రవికుమార్ జోక్యం చేసుకున్నారు. ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఆలస్యమైతే కూలీలకు, కాంపోనెంట్ పనులు చేసిన వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని, త్వరితగతిన చెల్లింపులకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో చేపడుతున్న రోడ్ల పనులపై వివరణ కోరారు. చెరువు గట్టుపై నుంచి రోడ్లు వేయాలి తప్ప చెరువు గర్భాల నుంచి అనుమతించవద్దన్నారు. పశువులకు మంచినీటి తొట్టెల ఏర్పాటుపై ఆరా తీశారు. జిల్లాలో వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోందని, నీటిఎద్దడి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇని సభ్యులు కోరారు. రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ తదితర అంశాలపై చర్చ సాగింది.

జెడ్‌పి ఛైర్‌పర్సన్ పిరియా విజయ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా జిల్లాను ప్రగతిపథంలో తీసుకెళ్లేందుకు సమిష్టి కృషి అవసరమన్నారు. డిఆర్‌డిఎ పరిధిలో చేపడుతున్న స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, వృద్ధాప్య, వితంతు పింఛన్ల పంపిణీపై చర్చ సాగింది. పింఛన్ల నిలుపుదల కొనసాగుతోందని, ఎందుకు నిలుపుదల చేస్తున్నారో చెప్పడం లేదని ఛైర్‌పర్సన్ ప్రస్తావించారు. తగిన కారణాలు సంబంధిత లబ్ధిదారునికి తెలియజేయాలన్నారు. గృహనిర్మాణ సంస్థ పీడీ నగేష్ జిల్లాలో మంజూరైన పిఎంఎవై అర్బన్, గ్రామీణ్, బిఎల్‌సి, పిఎం జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకాల ద్వారా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్టు వివరించారు. పారిశుధ్యానికి సంబంధించి పంచాయతీ నిధులు రోడ్ల నిర్మాణాలకు ఖర్చు చేయకుండా తాగునీరు, పారిశుధ్యానికి ఖర్చు చేయాలని సభ్యులు సూచించారు. గ్రామాల్లో చెత్త, పేరుకు పోవడం వల్ల దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తావించారు. కాల్వల్లో పూడిక తీత పనులు చేపట్టాలని కోరారు. వేసవిలో విద్యుత్ కోతలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో కరెంటు కష్టాలు ఇప్పటికే మొదలయ్యాయని పలువురు జెడ్‌పిటిసి సభ్యులు ప్రస్తావించారు. సమావేశానికి విద్యుత్‌శాఖ అధికారులు గైర్హాజరు కావడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 3, 5, 6వ స్థాయీ సంఘాలకు సిరిపురం జగన్మోహనరావు, జంపు కన్నతల్లి అధ్యక్షత వహించారు. సమావేశాల్లో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే గొండు శంకర్, జెడ్‌పి సిఇఒ శ్రీధర్ రాజా, జెడ్‌పిటిసి సభ్యులు, జిల్లాలోని పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలను తరలించొద్దు

ప్రజాశక్తి- పొందూరు

మా ఊరి పాఠశాలను తరలించొద్దంటూ మండలంలోని భగవాన్‌దాసుపేట గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంఇఒ కార్యాలయం ఎదుట ప్రభుత్వ పాఠశాలలో చదువుతన్న విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానంలో భాగంగా భగవానుదాసుపేట పాఠశాలను ఎత్తివేసి నరసాపురం మోడల్ ప్రాథమిక పాఠశాలలో కలిపారని నిరసన తెలిపారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఇఒకు వినతి పత్రం అందించారు. నరసాపురం ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాలంటే చిలకపాలెం-పొందూరు ప్రధాన రహదారి మీదుగా విద్యార్థులు రాకపోకలు సాగించాలన్నారు. ఇది ఆంధ్రా-ఒడిశా అంతర్రాష్ట్ర రహదారి కావడంతో కావడంతో భారీ వాహనాలు, బస్సులు నిత్యం తిరుగుతూ ఉంటాయని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పాఠశాల తొలగింపుపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. లైదాం ఎంపియుపి పాఠశాలను ప్రైమరీ పాఠశాలగా స్థాయి తగ్గించడంపైనా ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన తెలిపారు.



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

లారీ ఢీకొట్టడం వల్లే వైఎస్ విగ్రహ ధ్వంసం

- ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదు
- డిఎస్‌పి సిహెచ్.వివేకానంద

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం మండలంలోని బైరి గ్రామ కూడలి వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి, కీ.శే వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం లారీ ఢీకొట్టడం వల్లే ధ్వంసమైందని డిఎస్‌పి సిహెచ్.వివేకానంద స్పష్టం చేశారు. ఇందులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదన్నారు. నగరంలోని డిఎస్‌పి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్‌ఆర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారంటూ వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. నరసన్నపేట నుంచి కరజాడ వద్ద రైస్‌మిల్లుకు ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ వెనక్కి తీసుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు విగ్రహానికి తగలడం వల్ల ధ్వంసమైందన్నారు. వెంటనే ఈ విషయాన్ని లారీ డ్రైవర్ మిల్లు, లారీ యజమానులకు తెలిపారని చెప్పారు. వారు కొత్త విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. ఇంతలో కొందరు వైఎస్ విగ్రహాన్ని దుండగులు కూల్చేశారని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని వివరించారు. ఈ ఘటనలో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. స్థానిక సర్పంచ్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేశామన్నారు. ఎవరైనా తొందరపాటులో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఒకటో పట్టణ సిఐ పైడపునాయుడు, రూరల్ ఎస్‌ఐ రాము పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి వివేకానంద

తాబేళ్ల మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి - గార

మండలంలోని శ్రీకూర్మంలో గల కూర్మనాథుని ఆలయంలో తాబేళ్ల సంరక్షణను కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఆరోపించారు. ఆలయ ప్రాంగణంలో తాబేళ్లు మృతి చెందడం, ఆ కళేబరాలను గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేసిన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఆలయ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాబేళ్ల సంరక్షణపై అధికారుల పర్యవేక్షణ కూడా లేదని, సంరక్షణ బాధ్యతలు తీసుకున్న సంస్థ పూర్తిగా రికార్డులనూ నిర్వహించడం లేదన్నారు.

ప్రభుత్వంలో ఉన్న కొంతమంది పెద్దలు సనాతన ధర్మం అంటూ మాట్లాడుతున్నారని, వారేం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆలయాలపై దృష్టిసారించి సౌకర్యాలు కల్పిస్తూ తాబేళ్లకు రక్షణ కల్పించాలన్నారు. నక్షత్ర తాబేళ్లు అరుదుగా దొరికేవని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గ వైసిపి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కృష్ణదాస్

సోషల్ వెల్ఫేర్ డీడీపై విచారణ



విచారణ సమయంలో గది బయట వేచి ఉన్న బాధితులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

సాంఘిక సంక్షేమశాఖ డిడి విశ్వమోహనరెడ్డిపై వచ్చిన ఆరోపణలపై కలెక్టరేట్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి మంగళవారం విచారణ చేపట్టారు. ఆమె ఛాంబరులో బాధితులతో పాటు డిడిని విచారించారు. ఈనెల 9న అతనిపై దళిత స:ఘాల నాయకులు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు నేరుగా ఫిర్యాదు అందజేశారు. ఈ ఫిర్యాదు మేరకు కలెక్టర్ విచారణకు ఆదేశించారు. అయితే బాధితులకు నోటీసులు ఇవ్వకుండా ఫిర్యాదుదారుడు తవిటయ్య వాంగ్మూలమే నమోదు చేసేందుకు మాత్రమే అనుమతించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తానని చెప్పి డిడి విశ్వమోహన్‌రెడ్డి ఏడాదిన్నర క్రితం రూ.2.50 లక్షలు డిమాండ్ చేశారని, విడతల వారీగా అతనికి ఇప్పటి వరకు రూ.2.30 లక్షలు చెల్లించినట్టు బాధితుల్లో ఒక రైన ప్రసాద్ వెల్లడించారు. అలాగే సీనియారిటీని విస్మరించి అక్రమంగా ఉద్యోగోన్నతులు కల్పించారంటూ వార్డెన్ తారకేశ్వరరావు ఫిర్యాదు ఇచ్చారు. ఆయన నుంచి వాంగ్మూలం తీసుకోకుండా ఆమె లిఖిత పూర్వకంగా ఆధారాలు ఇవ్వాలని సూచించడంతో వారంతా వెనుదిరిగారు.

సకల జీవులకు భూమి ఆధారం



మాట్లాడుతున్న వ్యవసాయశాఖ జెడి త్రినాథస్వామి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సకల జీవులకు భూమి ఆధారమని, భూమిని సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కె.త్రినాథస్వామి అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి తొమ్మిది నెలలు మోస్తే, భూమి కడ వరకు మోస్తుందన్నారు. భూమిని సంరక్షించుకునేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. భూమిని పరిరక్షించుకునేందుకు ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాలు, పర్యావరణవేత్తలు సమిష్టి కృషి చేయాలన్నారు. వ్యవసాయంలో అధిక మోతాదులో ఎరువులు, పురుగు మందులు వాడడం వల్ల భూసారం తగ్గుతోందన్నారు. జిల్లాలో 36,250 మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వ్యవసాయంలో అధిక దిగుబడులకు విచక్షణా రహితంగా ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకం వల్ల రోగాలు పెరుగుతున్నాయని చెప్పారు. వీటి వాడకాన్ని తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ కో-ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు, ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్, పి.జి గుప్తా, బి.వి రవిశంకర్, డాక్టర్ జి.ఎస్ రావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్‌లో జోషిబాబుకు 790వ ర్యాంకు



జోషిబాబు

కోటబొమ్మాళి: మండలంలోని తర్లిపేట పంచాయతీ చలమయ్యపేటకు చెందిన లింగూడు జోషిబాబు యుపిఎస్‌సి మంగళవారం వెలువరించిన సివిల్స్ ఫలితాల్లో 790వ ర్యాంకు సాధించారు. జోషిబాబు ఒకటి నుంచి పదో తరగతి వరకు టెక్కలిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో, ఇంటర్ విశాఖపట్నం నారాయణ కళాశాలలో, బిటెక్ విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీలో పూర్తి చేసి ఢిల్లీలో రెండున్నరేళ్లుగా సివిల్స్ కోచింగ్ తీసుకున్నారు. జోషిబాబు తండ్రి బాలయ్య మాజీ సైనికోద్యోగి కాగా, తల్లి రాజ్యలక్ష్మి గృహిణి. చిన్నాన్న, అత్తయ్య పోలీస్ శాఖలో పలు హోదాల్లో పనిచేస్తున్నారు. జోషిబాబు సివిల్స్‌కు ఎంపిక కావడంపై అస్సాం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోత రవి, గ్రామస్తులు, కుటుంబసభ్యులు అభినందనలు తెలిపారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

కలెక్టరేట్ వద్ద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వైద్యారోగ్యశాఖ పరిధిలోని ఎన్‌హెచ్‌ఎం నిధులతో ఎంఎల్‌హెచ్‌పిలుగా నియమితులైన సిహెచ్‌ఒలు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ చేస్తూ కలెక్టరేట్ సమీపాన గల జ్యోతిరావు పూలే పార్కు వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మిడ్ లెవల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఉషారాణి మాట్లాడుతూ దీర్ఘకాలంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడంతో పాటు పలు పథకాలు, సర్వేలు, క్లినిక్‌లను నిర్వహిస్తున్నా ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరేళ్ల సర్వీసు దాటిన వారిని తక్షణమే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. మిగిలిన వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రతి నెలా జీతాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలని కోరారు.

ఇపిఎస్‌ను పునరుద్ధరించాలని, క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్దిష్టమైన జాబ్‌ఛార్టును ప్రభుత్వం ప్రకటించాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిహెచ్‌ఒలకు ఎఫ్‌ఆర్‌ఎస్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీ, ఇంక్రిమెంట్, బదిలీలు, ఎక్స్‌గ్రేషియా, పితృత్వ సెలవులు అమలు చేయాలన్నారు. ఏటా ఐదు శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలన్నారు. ధర్నాలో అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందుమతి, జిల్లా కో-ఆర్డినేటర్ సిహెచ్ రాజీవ్, జి.రాఘవ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్


సమీక్షిస్తున్న విసి రజని

28లోగా డిపిఆర్‌లు అందజేయాలి

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

ప్రధానమంత్రి ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ ద్వారా వర్సిటీకి మంజూరైన నిధులు సద్వినియోగంపై ఈ నెల 28లోగా డిపిఆర్‌లు అందజేయాలని డాక్టర్ బిఆర్‌ఎయు పరిధిలోని కళాశాలల ప్రిన్సిపాళ్లకు విసి కె.ఆర్.రజని ఆదేశించారు. పిఎం ఉషా ద్వారా వర్సిటీకి మంజూరైన నిధుల వినియోగంపై మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాలకు ఖర్చు చేయనున్న నిధులకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ప్రిన్సిపాళ్లు డాక్టర్లు ఎస్.ఉదయభాస్కర్, ఎం.అనురాధ, సిహెచ్.రాజశేఖరరావు, ఎస్‌ఇ కె.[illegible], అకడమిక్ అఫైర్స్ డీన్ కె.స్వప్నవాహిని, ఆర్‌అండ్‌డి డీన్ ఎన్.లోకేశ్వరి, పిఎం ఉషా వర్సిటీ సమన్వయకర్త టి.సంతోష్‌పావని, జి.రామకృష్ణ పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడా పోటీలకు దివ్య


దివ్య

నందిగాం : మండలంలోని కెజిబివిలో 9వ తరగతి చదువుతున్న జి.దివ్య అండర్-16 విభాగంలో నేషనల్ నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌ఒ కె.జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26 నుంచి 28 వరకు జార్ఖండ్‌లోని రాంచీలోని జైపాల్ సింగ్ స్టేడియంలో నిర్వహించనున్న పోటీలకు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు.

వేతన ఒప్పంద చర్చలు వాయిదా

పలాస : పలాస జీడి పరిశ్రమల సంఘం కార్యాలయంలో మంగళవారం జీడి పరిశ్రమల సంఘం, కార్మికుల సంఘం మధ్య నిర్వహించిన వేతన ఒప్పంద చర్చలు వాయిదా పడ్డాయి. ప్రతి రెండేళ్ల ఒకసారి జీడి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంపుపై చర్చలు నిర్వహిస్తూ ఉంటారు. మే 15 నాటికి పాత వేతన ఒప్పంద సమయం ముగిస్తున్న తరుణంలో ముందస్తుగా జీడి పరిశ్రమల సంఘం, కార్మికుల సంఘం నాయకులు మధ్య చర్చలు నిర్వహించారు. ఇరు గ్రూపుల మధ్య సమస్య కొలిక్కి రాకపోవడంతో వాయిదా పడింది. తదుపరి చర్చలకు మరోసారి కూర్చొని చర్చిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలాస సిపిఎం అధ్యక్షుడు మల్లా శ్రీనివాసరావు, కార్యదర్శి టంకాల రవిశంకర్ గుప్త, కోశాధికారి మల్లా సంతోష్, జీడి కార్మికుల సంఘం అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, కార్యదర్శి సానా ఈశ్వరరావు, కోశాధికారి కోనారి రాము, బొంపల్లి సింహాచలం, జోగి మోహనరావు, సర్ర వల్లయ్య, జోగి నాగరాజు, మల్లా భాస్కరరావు, మల్లా సురేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కృష్ణమూర్తి

ఘనంగా ధరిత్రి దినోత్సవం



ఇచ్ఛాపురం : ఆకట్టుకున్న సేవ్ ఎర్త్ లోగో

ప్రజాశక్తి - లావేరు

భూమి మానవులకే కాదు కోట్లాది జీవరాశులకు, మొక్కలకు నిలయమని, నేలపై ఏ జీవి అయినా ప్రాణంతో ఉండాలంటే గాలి, నీరు, ఆహారం ముఖ్యమని, భూమిని నాశనం చేస్తుంటే ఈ వనరులన్నీ తరిగిపోయి ఉంటాయని బుడుమూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉరిటి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు పూజారి గోవిందరావు మాట్లాడుతూ ఇప్పటికే నీరు, ఆహారం కొనుక్కుంటున్నామని అన్నారు. భవిష్యత్‌లో గాలి కూడా కొనుక్కునే రోజులు వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో కొన్ని శక్తులు భూమిని నాశనం చేస్తున్నాయని అన్నారు. దీనివల్ల వరదలు, భూకంపాలు, వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఆకట్టుకున్న సేవ్ ఎర్త్ లోగో

ఇచ్ఛాపురం: మండలంలోని కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరిత్రి దినోత్సవంపై పిల్లలకు అవగాహన కల్పించేందుకు 'సేవ్ ఎర్త్' లోగో అందరికీ ఆకట్టుకుంది. పర్యావరణం పరిరక్షణ అనే దానిపై అవగాహన కల్పించారు. పాఠశాలలో పిల్లలకు ఒక ప్రాజెక్ట్ వర్క్ లాగా తయారు చేసే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పద్మావతి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ విద్యార్థులతో 'సేవ్ ఎర్త్' అనే లోగోను క్లాస్ రూమ్‌లో తయారు చేయించి పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్, ఉపాధ్యాయులు జ్యోతి, చంద్రవదన, పద్మావతి, రేణుక, శ్రీనివాస్, అమిత, మీనుచంద్ర, శ్రీనివాస్ పండి, నీలిమ, దేవకి, వాణి, స్వప్న, ఉప్పాడ పాపారావు, బర్ల నాయక్, సోమేశ్వరరావు, కేశవ, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

రణస్థలం: స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీదేవి ఆధ్వర్యాన ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించారు. చెత్తను సేకరించి, పిచ్చి మొక్కలను తొలగించారు. చందనం, కొబ్బరి, నేరేడు, మామిడి చెట్లను నాటారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎ.త్రినాథరావు, ఉపాధ్యాయులు పి.కృష్ణ, టి.ప్రసాదరావు, పి.సమత, రజని పాల్గొన్నారు.

పాతపట్నం: స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి అధ్యక్షతన ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆవరణలో మొక్కలను నాటారు.

పలాస : మండలంలోని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఆవరణలో ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రమణ అధ్యక్షతన, జాతీయ హరిత దళక్లబ్, జూనియర్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 'మన ఇంధనం-మన భూగోళం' గుర్తుగా విద్యార్థులు గ్లోబు ఆకారంలో మానవహారంగా, పునరుత్పాదక ఇంధనాలు అయిన సౌర, పవన, జీవ ఇంధనాలుగా ఏర్పడి, సేవ్ ఎర్త్ నినాదంతో భూమిని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమం నేషనల్ గ్రీన్ కోర్ కన్వీనర్ సమన్వయకర్త కొయ్యల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


లావేరు : మొక్కను నాటుతున్న హెచ్‌ఎం శ్రీనివాసరావు


పలాస : గ్లోబు ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

కవిటి: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరిబాధ్యత అని మండలంలోని కొత్తపాలెం కెజిబివి ప్రిన్సిపాల్ పి.లక్ష్మి అన్నారు. ధరిత్రీ దినోత్సవం సందర్భంగా కెజిబివిలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తాగే నీరు, పీల్చే గాలి, నడిచే భూమి కాపాడుకుందామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ధరిత్రి ఆకారంలో విద్యార్థులు కూర్చున్నారు.

పొందూరు: మండలంలోని తాడివలస ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యాన ప్రధానోపాధ్యాయులు బల్ల కంటయ్య మొక్కలు నాటారు. కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కోర్ కో - ఆర్డినేటర్ పూజారి హరిప్రసన్న, ఉపాధ్యాయులు రావాడ పాపారావు, సాయికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



పొందూరు : మొక్కను నాటుతున్న హెచ్‌ఎం కంటయ్య

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి


గోపాల్ మృతదేహం

ఇచ్ఛాపురం : మండలంలోని లొద్దపుట్టి ఆర్.ఎచ్.కాలనీకి చెందిన నెయ్యల గోపాల్ (20) విజయనగరం రైల్వేస్టేషన్ పరిసరాల్లో మంగళవారం అనుమానస్పదంగా మృతి చెందారు. తగరపువలసలో అవంతి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో డిప్లొమా రెండో సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం గ్రామానికి వస్తున్నట్లుగా తన తల్లి ఢిల్లేశ్వరికి ఫోన్‌లో చెప్పారు. గోపాల్ ఎంతకీ ఇంటికి రాకపోవడంతో మంగళవారం కాలేజీని సంప్రదించారు. అతను మృతి చెందినట్లుగా కాలేజీ యాజమాన్యం తెలుపడంతో ఇంట్లోనే స్పృహ కోల్పోయారు. మృతుడికి తల్లిదండ్రులు ఢిల్లేశ్వరి, నీలాద్రి ఉన్నారు. కుమారుడు మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.


గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

గంజాయితో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - పాతపట్నం

పాతపట్నంలోని ఆంధ్రా, ఒడిశా అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద అక్రమంగా 5 కేజీల గంజాయి తరలిస్తున్న వ్యక్తిని మంగళవారం ఎస్ఐ బి.లావణ్య అరెస్టు చేశారని సిఐ వి.రామారావు తెలిపారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిని విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గార మండలం పొగాకువానిపేటకు చెందిన దువ్వు సాయి సురేష్‌రెడ్డి ఒడిశా నుంచి 5.66 కేజీల గంజాయిని నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటకు చెందిన ఒక వ్యక్తి అక్రమంగా గంజాయిని తరలిస్తున్నాడని అన్నారు. ఎస్ఐ సిబ్బందితో చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా... పట్టుబడ్డారని తెలిపారు. సమావేశంలో ఎఎస్ఐ అప్పారావును, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

నేడు సరుబుజ్జిలి మండల సమావేశం

సరుబుజ్జిలి : మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 23న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎం.పావని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపిపి కిల్లి రమాదేవి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. పూర్తి సమాచారంతో అన్ని శాఖల అధికారులు, విధిగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొవాలని సూచించారు.

పోషణ పక్వాడపై అవగాహనా ర్యాలీ

శ్రీకాకుళం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణకు పెద్దఎత్తున అందిస్తున్న పోషణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాకుళం అర్బన్ సిడిపిఒ శోభారాణి అన్నారు. పోషణ పక్వాడా పక్షోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం నగరంలోని గూనపాలెం, గైనేడి వీధి ప్రాంతాల్లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సురక్షితమైన పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా నిర్ధేశించిన టీకాలు వీసుకోవాలని సూచించారు. తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచి పదేళ్ల వయసు వచ్చే వరకు టీకాలు వేయాల్సి ఉంటుందన్నారు. అందువల్ల తల్లులు వీటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎం ఎ.కృష్ణవేణి, మహిళా రక్షణ కార్యదర్శి జహీదా, అంగన్వాడీ కార్యకర్తలు కె.కళ్యాణి, టి.రేశ్వరి, డి.ఇందుమతి, బి.ఆదిలక్ష్మి, ఎ.హేమరత్న బేబి, షరీనాబేగం, ఆశా కార్యకర్త పి.అమ్మాజీ పాల్గొన్నారు.


శ్రీకాకుళం : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

పాతపట్నం: మండలంలోని కొరసవాడ, కాగువాడ గ్రామాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యాన పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పిఒ విమలారాణి, సూపర్‌వైజర్ అనురాధ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : స్థానిక మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, లత, జయ, పాల్గొన్నారు.

మురుగును తొలగించరూ...

ఆమదాలవలస : పురపాలక సంఘంలోని 17వ వార్డు పరిధిలోని పూజారిపేటలోని పెద్ద నుయ్యి వీధి వెనుక బాగాన ఉన్న కాలువలో మురుగునీరును తొలగించాలని గ్రామస్తులు కోరారు. కాలువ పూడికలతో కప్పి వేయబడడంతో మురుగు నీరు నిల్వ ఉంటుంది. దీంతో విపరీతమైన దుర్వాసన, దోమలు బెడదతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ గృహాలు నిర్మించే కాంట్రాక్టరు కాలువను పూర్తిగా కప్పేసి పునాదులు నిర్మించిన తరువాత కాలువలో పేరుకు పోయిన పూడికలను తొలగించకపోవడంతో నీరు వెళ్లకుండా నిలిచిపోయింది. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


నిల్వ ఉన్న మురుగు

పెద్దసాన వివాదంపై స్తబ్ధత

ప్రజాశక్తి - టెక్కలి

మండలంలోని పెద్దసాన గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు ఎలుగు ప్రసాద్ సస్పెండ్ విషయమై చేపట్టిన దర్యాప్తులో స్తబ్ధత నెలకుంది. పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు ప్రసాద్ పాఠశాల విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణపై డిఇఒ తిరుమల చైతన్య స్వయంగా దర్యాప్తు నిర్వర్తించి ఆయనను సస్పెండ్ చేశారు. అనంతరం జరిగిన పరిణామాలు జిల్లా స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రధానోపాధ్యాయులు బొడ్డేపల్లి నేతాజీ సస్పెండ్ అయిన ఉపాధ్యాయునికి కులం పేరుతో దూషించారన్న అభియోగంపై సదరు సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారం అంతా మార్చి నెల మధ్యలో జరిగింది. వివాదం తారాస్థాయికి చేరుకోవడం సస్పెండ్ అయిన తెలుగు ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయునిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయమని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో టెక్కలి ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి విచారణ చేపట్టడం, డిఎస్‌పి డి.ఎస్.ఆర్.ఎన్.మూర్తి విచారణ చేపట్టడమూ జరిగింది. పాఠశాల విద్యా సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో వివాదంపై ఎటువంటి స్పష్టత లేకపోవడం గమనార్హం. విద్యాశాఖ పరంగా దర్యాప్తు నిర్వహించాల్సి ఉంది. కానీ, ఆ దర్యాప్తు జాప్యం కావడం వివాదానికి ముగింపు పలకపోవడం సర్వత్రా చర్చనీయాంసమవుతుంది.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

పట్టణంలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు

ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస : పట్టణంలో కార్పొరేట్ల సహాయంతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలంలోని బొడ్డేపల్లిపేట వద్ద ఉన్న ఎస్‌విఎస్ ఇంగ్లీష్ మీడియం ప్రయివేటు పాఠశాలలో మంగళవారం నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యతను వెలికి తీసేందుకు పుస్తక పఠనం అవసరమని అన్నారు. అందుకోసమే జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో పొందుపరిచిన పుస్తకాలను లైబ్రరీలో అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎస్‌విఎస్ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధిస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలవడం అభినందనీయమన్నారు. గతేడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఎస్‌విఎస్ ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్ పేడాడ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ముమ్ముందు మరింత మెరుగైన విద్యను అందిస్తూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతిభ కనబరిచే విధంగా తయారు చేస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఒలంపైడ్ ట్రిబుల్ ఐటీ నీట్ ఫౌండేషన్ కోర్సులకు ఎప్పటి నుంచే శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో ఆహుతులను అలరించారు. పలు నాటికలు వెస్ట్రన్ సాంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆయకట్టు చైర్మన్ సనపల ఢిల్లేశ్వరరావు, సిఐ పి.సత్యనారాయణ ఎస్ఐ ఎస్.బాలరాజు పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

క్రమశిక్షణ అవసరం

టెక్కలి : సమాజంలో విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమని ఎంఇఒలు దల్లి తులసిరావురెడ్డి, దాసుపురం చిన్నారావులు అన్నారు. స్థానిక ఓక్లాండ్ అంతర్జాతీయ పాఠశాల వార్షికోత్సవం సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు దృఢ సంకల్పం అవసరమన్నారు. మానసిక ఆహ్లాదానికి తోడ్పడే నైపుణ్యాలూ అవసరమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మళ్లా మధులత పాఠశాల నివేదిక చదివి వినిపించారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన బోధన అందిస్తున్నామని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు అందరినీ అలరించాయి.

ఇంటర్న్‌షిప్ కోర్సుల ధ్రువపత్రాలు అందజేత


ఇచ్ఛాపురం : ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎంఇఒ అప్పారావు

పాతపట్నం: స్థానిక ఎపి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో సమగ్ర శిక్షా అభియాన్ ఆదేశాల మేరకు గతేడాది దసరా, సంక్రాంతి, వేసవి సెలవు సెలవుల్లో ఇంటర్న్ షిప్‌ను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు మంగళవారం ధ్రువపత్రాల ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి అందజేశారు. విద్యార్థులకు సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యలో నైపుణ్యం అవసరం అని విద్యార్థులకు జీవితంలో కంప్యూటర్ రంగం ఒక భాగం కావాలన్నారు. ఒకేషనల్ ఉపాధ్యాయులు ఎన్ని నరేష్‌కుమార్ మాట్లాడుతూ పది, ఇంటర్ విద్యార్థులు ఐటి, ఐటిఇఎస్, ఆటోమోటివ్ శిక్షణకు రోజుకు 8 గంటలు చొప్పున 10 రోజులు శిక్షణ ఇస్తామని అన్నారు. మీసేవలో రేషన్ కార్డు తయారీ, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు తయారీ, టైపు అండ్ జిరాక్స్, కంప్యూటర్ జాబ్ వర్క్స్, ఇంటర్నెట్ సెంటర్స్, ఫొటో స్టూడియోస్, ఫ్లెక్సీ బ్యానర్ సెంటర్లు, కంప్యూటర్ ఇన్స్టిట్యూట్స్, ప్రింటర్ కేర్, హార్డ్‌వేర్‌పై శిక్షణ ఇస్తామని తెలిపారు.

ఇచ్ఛాపురం : పురుషోత్తపురం ఎపి మోడల్ స్కూల్‌లో ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇంటర్న్‌షిప్ ధ్రువపత్రాలను ఎంఇఒ కూర్మాన అప్పారావు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దుంపల వైకుంఠరావు, ఎస్‌ఎంఎస్ చైర్మన్ తిప్పాన దుర్యోధనరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ గెద్దాడ శివప్రసాద్, ఒరియా ట్రైనర్ ఉమా శంకర్ పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

ఎమ్మెల్యే గొండు శంకర్


విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని కిష్టప్పపేటలో మండల పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. విజ్ఞతోనే గౌరవం, సంపద, కీర్తి లభిస్తుందని వివరించారు. గురువులను గౌరవిస్తూ ప్రణాళికాబద్ధంగా చదివి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో పాటించిన క్రమశిక్షణ, మన భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని సూచించారు. గొప్ప విజయాలు సాధించిన స్వతంత్ర సమరయోధులను, ప్రముఖులను స్ఫూర్తిగా తీసుకొని తామూ జీవితంలో ఒక లక్ష్యానికి చేరుకునేలాగా నిరంతరం పట్టుదలతో కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బొడ్డేపల్లి సత్యవతి, సర్పంచ్ అరసవిల్లి సత్యవతి, స్కూల్ హెచ్‌ఎం బలివాడ సూర్యనారాయణ, విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

రాయితీ అమలు చేయాలి

పాతపట్నం : విద్యాహక్కు చట్టం ప్రాప్తికి ప్రయివేటు పాఠశాలల్లో పేద, బుడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తప్పనిసరిగా 25 శాతం సీట్లు ఉచితంగా కేటాయించారని, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు సిఎస్‌ఇ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ఈ నెల 26లోగా తప్పనిసరిగా చేసుకోవాలని ఎంఇఒలు ఎ.గోవిందరావు, సిహెచ్.తిరుమలరావు ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా సహకరించాలన్నారు.


పరామర్శిస్తున్న తులసీవరప్రసాదరావు

'లోతుగెడ్డ' పరామర్శ

ప్రజాశక్తి - కొత్తూరు

స్థానిక విశాలాంధ్ర విలేకరి కలిశెట్టి రమణమూర్తి భార్య రాధాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు మంగళవారం భామిని మండల బెల్లుమడ వెళ్లి రమణమూర్తిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, కొయిలాపు సంజీవరావు, రేగేటి కన్నయ్యస్వామి, పడాల వెంకటకృష్ణ ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ప్రసాదరావు

గ్రామ సమస్యలపై వినతి

మెళియాపుట్టి: మండలంలోని కోసమాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావును టిడిపి నాయకులు బొచ్చు ప్రసాదరావు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని కాలువలు, రోడ్ల నిర్మాణం, పంచాయతీ భవనం, ఆరోగ్య కేంద్ర భవనాలను నిర్మించాలని కోరారు. తాగు, సాగునీటి వంటి సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో సిరిపురపు వెంకటరావు, టిఎన్‌ఎస్‌ఎఫ్ జనరల్ సెక్రెటరీ హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

'మాతృమూర్తి' ఔదార్యం

కవిటి: మండలంలోని కుసుంపురం కేంద్రంగా పనిచేస్తున్న మాతృమూర్తి యువజన సేవా సంఘం మరోమారు తన ఔదార్యం చాటుకుంది. పంచాయతీ పరిధిలోని గుసిరిపుట్టుగకు చెందిన గుసిరి శ్రీను పొట్టకూటి కోసం విదేశాల్లో వలస కూలీగా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో ఉండగా అనారోగ్యానికి గురై కోమాలోకి వెళ్లిపోయాడు. ఇటీవల స్వగ్రామానికి తీసుకువచ్చి వైద్యం చేస్తున్నారు. దీంతో రెక్కాడితే గానీ డొక్కాడని అతని కుటుంబం ఎను అనారోగ్యంతో దిక్కులేనిదైంది. విషయం తెలుసుకున్న మాతృమూర్తి యువజన సంఘం సభ్యులు మంగళవారం గుసిరిపుట్టుగ చేరుకున్నారు. తమ సంస్థ ద్వారా రూ.5వేలు, మన ఊరు - మన బాధ్యత కుసుంపురం తరుపున రూ.5వేలు మొత్తంగా రూ.10వేలు శ్రీను కుటుంబ సభ్యులకు అందించారు.


నగదును అందిస్తున్న సభ్యులు

సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా

ప్రజాశక్తి - నరసన్నపేట

జనసేన పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా ఉంటుందని నరసన్నపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలగ ప్రవీణ్ కుమార్ అన్నారు. స్థానిక మేఘనా కన్వెన్షన్ హాల్‌లో జనసేన పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తలకు సభ్యత్వం కిట్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేనివిధంగా కార్యకర్తల కుటుంబాలకు భరోసా అందించేందుకు పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఈ సభ్యత నమోదు ద్వారా కార్యకర్తల కుటుంబాలకు గతంలో పదుల సంఖ్యలో చెక్కులను పార్టీ ద్వారా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజక వర్గ పోలాకి మండల అధ్యక్షులు నందుపల్లి దండాసి, నియోజకవర్గ ఐటి కో-ఆర్డినేటర్ వరప్రసాద్, వీర మహిళ బుజ్జమ్మ పాల్గొన్నారు.


సభ్యత్వ కార్డులను అందజేస్తున్న ప్రవీణ్‌కుమార్


సంచాంలో మట్టి నమూనా సేకరణ

ప్రజాశక్తి - రణస్థలం రూరల్

మండలంలోని సంచాం రైతు సేవా కేంద్రం పరిధిలో వ్యవసాయ అధికారి డి.విజయ భాస్కర్ ఆధ్వర్యాన భూసార పరీక్షకు మంగళవారం మట్టి నమూనా సేకరణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలంలో మట్టి సేకరణ విధానాన్ని క్షేత్రస్థాయిలో రైతు సమక్షంలో ఆన్‌లైన్ చేసి అవగాహన కల్పించారు. మండలంలో మొత్తం అన్నీ ఆర్‌ఎస్‌కె పరిధిలో 1464 మట్టి నమూనాలను సేకరించాలని నిర్ణయించామన్నారు. పళ్ల తోటలు, వ్యవసాయ భూములు ఉన్న రైతులందరూ మట్టి నమూనా తీయించుకొని, పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ మట్టి నమూనా సేకరణపై గ్రామంలో రైతులకు అవగాహన కల్పించి లక్ష్యాలను పూర్తి చేయాలని విఎఎలకు ఆదేశించారు.


మట్టిని పరిశీలిస్తున్న ఎఒ భాస్కరరావు

ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య


మాట్లాడుతున్న చంద్రశేఖరరావు

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్య బోధన చేపడున్నారని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ చంద్రశేఖరరావు అన్నారు. మండలంలోని పొల్లాడ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు పెరగడంతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నారని తెలిపారు. నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పి ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అట్టాడ గోపి, మాజీ సర్పంచ్ అట్టాడ రఘు, కొన్న లక్ష్మణరావు, హెచ్‌ఎం చింతా అప్పారావు, సిబ్బంది వేణు, హరికృష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చంద్రశేఖర్

'ఉపాధి' పనులు గుర్తించాలి

ప్రజాశక్తి - పలాస

గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో పనులు చేపట్టేందుకు పనులు గుర్తించాలని ఎస్‌ఆర్‌ఇజిఎస్ ఎపిడి సిహెచ్.శ్రీనివాసరావురెడ్డి, మండల ప్రత్యేక అధికారి పోతనపల్లి చంద్రశేఖర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎస్‌ఆర్‌ఇజిఎస్, ఆర్‌డబ్ల్యుఎస్, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధకశాఖ, కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో చెరువు నుంచి చెరువుకు నీరు మళ్లించేందుకు పనులు చేపట్టాలన్నారు. వ్యవసాయ భూములకు సాగునీరు అందుబాటులో ఉండేలా పంట గుంటలు, ఫారం పాండ్స్ ఏర్పాటు చేయాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, వాటిని పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు ఎక్కువగా తవ్వాలన్నారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో పశువులకు తాగునీరు కోసం ప్రతి గ్రామంలో పశువుల దాణా గుంటలు నిర్మాణం చేపట్టాలన్నారు. గ్రామాల్లో వీటి అన్నింటిపై పరిశీలించి ఏయే గ్రామాల్లో ఎన్ని ఇంకుడు గుంతలు, పంట గుంతలు, ఫారం పాండ్స్ కమ్యూనిటీ గుంతలు అవసరమా నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. అందుకు కార్యదర్శులు పంచాయతీల తీర్మానాలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వసంతకుమార్, వ్యవసాయశాఖ ఎఒ పోలారావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ దుర్యోధన, ఎస్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఒ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.


స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్స్‌తో విద్యార్థులు

స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్స్ పంపిణీ

ప్రజాశక్తి- మెళియాపుట్టి

ఇంగ్లీష్ మీడియంలో పాఠశాలల్లో బోధిస్తున్నా... విద్యార్థులు ఇంగ్లీష్‌లో మాటాడేందుకు వెనకాడుతున్నారని, ఈ బిడియాన్ని వీడాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరజాడ ప్రధానోద్యాయులు ఎల్.వెంకటరావు అన్నారు. ఈ మేరకు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎల్.వెంకటాచలం, టి.శ్రీనివాసరావు రూపొందించిన వాక్‌ఫర్ ఇంగ్లీష్ పేరిట నలబై ఎనిమిది రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్స్‌ను మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎల్.వి.చలం మాటాడుతూ దైనందిన జీవితంలో వాడే పదాలు, పదబంధాలు, చిన్నవాక్యాలు ఎలా ఉపయోగించాలో రోజు వారిగా పుస్తకంలో పొందుపరిచామన్నారు. ఇంగ్లీష్‌పై భయం పోయేలా ప్రణాళిక రూపించామని శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.శ్రీరాములు, టి.గోపాలకృష్ణ, ఎస్.గణేష్‌కుమార్, టి.రామారావు, సి.యతిరాజారావు, సిహెచ్.ఆదినారాయణ, కె.అర్జునుడు తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న కమిషనర్ రామారావు

కమిషనర్ రామారావు పర్యటన

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో శివారు ప్రాంతంలో ఉన్న వార్డుల్లో తాగునీటి సమస్యపై మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు మంగళవారం ఆరా తీశారు. మున్సిపాలిటీ శివారు గ్రామాలైన చిన్నబాడాం, అంతరకుడ్డ, పెసరపాడు, నీలాపురం కాలనీ, తాళ్ళభద్ర, కోసంగిపురంలో మంగళవారం పరిశీలించారు. ప్రధానంగా వేసవి కాలం దృశ్య తాగునీటి కొరతపై ప్రజలను కలిసి మాట్లాడారు. అలాగే వీధి దీపాల కొరతపైనా ఆరా తీవారు. అనంతరం జయరామచంద్రపురంలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.



రక్తం ప్యాకెట్‌ను అందజేస్తున్న జగన్మోహనరావు

తలసేమియా బాధితులకు సాయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

తలసేమియాతో బాధపడుతున్న పిల్లలకు రెడ్‌క్రాస్ ద్వారా ఉచితంగా రక్తాన్ని అందిస్తామని చైర్మన్ పి.జగన్మోహనరావు తెలిపారు. ఈమేరకు మంగళవారం తలసేమియా పిల్లల కుటుంబ సభ్యులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. రక్త సేకరణ పెద్దఎత్తున జరుగుతున్నా నెగెటివ్ గ్రూపులకు చెందిన రక్తం తక్కువగా ఉంటోందని అన్నారు. తలసేమియా రోగుల్లో నెగిటివ్ గ్రూప్ ఉన్నట్టయితే వారికి సకాలంలో రక్తం అందించడానికి ఉబ్బందులు ఎదురవు తున్నాయన్నారు. జిల్లాలో నెగెటివ్ గ్రూప్స్ ఉన్నట్లయితే మానవతా దృక్పథంతో ముందుకొచ్చి రక్తదానం చేయాలన్నారు. హిరమండలం గ్రామానికి చెందిన తలసేమియా వ్యాధిగ్రస్తురాలు భవాని అనే చిన్నారికి నెగిటివ్ రక్తం అవసరముందని, ఏవరైనా దాతలు ముందుకొచ్చి వారి ప్రాణాలు నిలపాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధి శివతేజ, నంది ఉమాశంకర్ ప్రోగ్రాం మేనేజర్ జి.రమణ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలు సాధించాలి

ప్రజాశక్తి- కవిటి

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఎంఇఒ ధనుంజయ మజ్జి, కవిటి వైస్ ఎంపిపి పూడి నేతాజీ ఆకాంక్షించారు. మండలంలోని సిహెచ్.కపాసుకుద్ది, జగతి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతోనే మనిషికి మానసిక వికాసం కలుగుతుందని, అదే విద్య సమాజంలో గౌరవాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ విషయాలు దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు చెడు వ్యసనాల వైపు దృష్టిసారించకుండా భవిష్యత్ తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఎంఇఒను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


ఎంఇఒని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తప్పుడు ర్యాంకులతో మోసం

ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవి

ప్రజాశక్తి- పలాస




మాట్లాడుతున్న రవి

తప్పుడు ర్యాంకులతో నారాయణ, శ్రీచైతన్య విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రవి ఆరోపించారు. పలాస సిపిఐ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థల జెఇఇ మెయిన్స్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు వారి కళాశాలలకు చెందిన వారిని పత్రికల్లో ప్రకటనలు ఇస్తున్నారని అన్నారు. ఒకే విద్యార్థి ఏకకాలంలో వేరు వారి కళాశాలలో ఏ విధంగా చదువుతారని ప్రశ్నించారు విద్యార్థుల హాల్‌టిక్కెట్ నంబర్లతో సహా ప్రచారం చేస్తున్న వివరించారు. దీనిని చూసి మోసపోవద్దని విద్యార్థి తల్లిదండ్రులను కోరారు దీనిపై విద్యశాఖ మంత్రి స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పవన్, జస్వంత్, కుమార్ పాల్గొన్నారు.

పోస్టాఫీసుకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి- టెక్కలి


వినతిపత్రం అందిస్తున్న సంఘ నాయకులు

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని స్థానిక పోస్టాఫీసుకు వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం కల్పించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు రోణంకి రామచంద్రరావు కోరారు. ఈ మేరకు ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. దశాబ్దాల కాలం నుంచి పోస్టాఫీసుకు వెళ్లేందుకు రోడ్డు ఉండేదని, ఇప్పుడు ఆ మార్గమంతా ఆక్రమణకు గురికావడంతో ఇరుకుగా మారిందని అన్నారు. పశు సంవర్ధకశాఖా కార్యాలయంలో నుంచి మార్గం ఉన్నా... వారు అభ్యంతరం వ్యక్తం చేయడంతో పోస్టాఫీసు వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘ సభ్యులు కుప్పిలి కామేశ్వరరావు, బొడ్డ అయ్యబాబు, ప్రదాన హరిశ్చంద్రరావు, గుజ్జు వెంకటరెడ్డి, హనుమంతు నాగేశ్వరరావు పాల్గొన్నారు.


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డిఇఒ తిరుమల చైతన్య

సావిత్రిబాయి విగ్రహావిష్కరణ

మందస : ఎంఆర్‌సి కార్యాలయం వద్ద భారతదేశపు మొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని డిఇఒ సదాశివుని తిరుమల చైతన్య, ఎంపిడిఒ నడిమింటి రమేష్ నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశపు అప్పటి బడుగు బలహీన, వర్గాలు, దళిత పిల్లలకు పాఠశాలను స్థాపించి విద్యా బోధన చేపట్టారని అన్నారు. మహిళలు నిరక్షరాస్యత రూపుమాపుటకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు ఎం.లక్ష్మణరావు, భాస్కరావు, ఉపాధ్యాయులు, విగ్రహం దాతలు ఎవ్వారి అరుణశ్రీ, గేదెల మోహిని, గంగాధరరావు, శివకేశవరావు పాల్గొన్నారు.



మైక్‌సెట్‌ను అందజేస్తున్న ఉపేంద్ర

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

వజ్రపుకొత్తూరు: మండలంలోని నగరంపల్లి ఉన్నత పాఠశాలకు రూ.7 వేలు విలువ చేసే మైక్ సెట్‌ను పూర్వ విద్యార్థి, పూండిగల్లికి చెందిన ఉపాధ్యాయుడు మూల ఉపేంద్రరావు మంగళవారం అందించారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పలువురు ఆకాంక్షించారు. తాను చదువుకొని విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు ఒక ఉపాధ్యాయునిగా తనవంతు సహకారం అందించడాన్ని ఉపేంద్రరావును అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కేశవరావు, విద్యా కమిటీ చైర్మన్ బమ్మిడి లక్ష్మీపతి, టి.కూర్మయ్య, కృష్ణారావు పాల్గొన్నారు.

34 మంది ఎంపిక

టెక్కలి రూరల్ : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 2025 విద్యా సంవత్సరంలో బిటెక్ కోర్సులు పూర్తిచేసిన 34 మంది విద్యార్థులు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న కేడ్సిస్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు కళాశాల ఆవరణలో ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్షిక వేతనంగా ఒక్కొక్కరికీ రూ. 3.3 లక్షల మేర కేడ్సిస్ చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌డిలు, టిపిఒ డాక్టర్ ఎం.వి.వి.ఎస్.కుమార్ పాల్గొన్నారు.


ఎంపికైన విద్యార్థులు

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి- శ్రీకాకుళం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అవసమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని జిటి రోడ్డులో ఉన్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాహార్తిని తీర్చడానికి మట్టి కుండలో ఉంచిన నీరు ఆరోగ్యానికి శ్రేష్టమని అన్నారు. వేసవి తాపం అధికంగా ఉండడం వల్ల నీరు తాగేందుకు అందుబాటులో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో డిసిసిబి సిఇఒ డి.సత్యనారాయణ, టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, నాయకులు ఇప్పిలి తిరుమలరావు, ఎస్.వి.రమణమాదిగ, డిసిసిబి జనరల్ మేనేజర్లు వరప్రసాద్, జగదీష్, డిజిఎంలు సత్యనారాయణ, సునీల్, రమేష్ పాల్గొన్నారు.

పెన్షన్ సవరణ బిల్లు ఆమోదం దుర్మార్గం



మాట్లాడుతున్న రమణమూర్తి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

కేంద్ర ప్రభుత్వం పెన్షన్ సవరణ బిల్లు ఆమోదించడం దుర్మార్గమని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.వి.రమణమూర్తి అన్నారు. నగరంలోని క్రాంతి భవనంలో యూనియన్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు కోసం ఉద్యోగులు సమిష్టిగా పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్‌దారులకు హాని చేసేలా గత నెల 25న గుట్టు చప్పుడుగా లోక్‌సభలో ఆమోద ముద్ర వేసిందన్నారు. దీంతో వేతన జీవులకు, ఉద్యోగులకు మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. పెన్షన్ బిల్లుపై సాగిన చర్చలో సామాజిక భద్రత పథకానికి ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందన్నారు. పెన్షన్ తొలగింపునకు ఎన్‌డిఎ ప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రతిఘటించాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ, కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, చింతల రామారావు, కె.శ్రీనివాసరావు, జి.తిరుమలరావు, జి.శ్రీనివాసరావు, హెచ్.రామకృష్ణ పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గం ఎన్నిక

నౌపడ : సంతబొమ్మాళి మండలంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ కార్యవర్గంలో అధ్యక్షునిగా వెండి మనోజ్‌కుమార్, కార్యదర్శిగా సోమిరెడ్డి వంశీ, కోశాధికారిగా బోర హేమావతి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఎంపిడిఒ జయంతిప్రసాద్, మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు అధికారులను కలిసి వారి సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో మండలలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


నియామకపత్రం అందజేస్తున్న కార్యవర్గ సభ్యులు


సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి- కవిటి

పనిసర్దుబాటులో భాగంగా కవిటి మండలం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 8 నెలలుగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.కపాసుకుద్ది ఎంపియుపి పాఠశాలల ఉపాధ్యాయుడు గంట దేవరాజును పాఠశాల సిబ్బంది విద్యార్థులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సనపల రామకృష్ణ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం కలిగిన దేవరాజు మాస్టర్ గత 8 నెలలుగా పాఠశాల విద్యార్థులకు అమూల్యమైన సేవలు అందించినట్లు తెలిపారు. అనంతరం దేవరాజును శాలువాతో సత్కరించి, బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శ్రీపతి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలోని కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒడియా ఉపాధ్యాయులు పితంబారు మాలి రిలీ అవుతున్న సందర్భంగా ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, చంద్రవదన, పద్మావతి, రేణుక, శ్రీనివాస్, అమిత, మినుచంద్ర, శ్రీనివాస్ పుండి, నీలిప్, దేవకి, వాణి, స్వప్న, ఉప్పాడ పాపారావు, బర్షనాయక్, సోమేశ్వరరావు, కేశవ, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి బంగారు పతకం


జగన్నాథరావు

కవిటి: మండలంలోని కొజ్జిరియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మురపాల జగన్నాథరావు బంగారు పతకం అందుకున్నారు. మైసూరు దత్త పీఠం నిర్వహించిన భగవద్గీత కంఠస్తం పోటీలో అనర్గళంగా, ఏకధాటిగా 700 శ్లోకాలు వల్లించిన జగన్నాథరావు నిర్వాహకుల ప్రశంసలు అందుకున్నారు. అనంతరం జగన్నాథరావుకి బంగారు పతకం అందించారు. ఈ సందర్భంగా ఎంఇఒ ధనుంజయ మజ్జి, తోటి ఉపాధ్యాయులు, బాల్యమిత్రులు, స్నేహితులు జగన్నాథరావుకి శుభాకాంక్షలు తెలిపారు.


ఉపకరాలను అందజేస్తున్న ఎంఇఒలు

ఉపకరణాల పంపిణీ

మెళియాపుట్టి: ప్రార్థించే పెదవుల కన్నా... సాయం చేసే చేతులు మిన్న ఆల్మీకో సంస్థ సేవలను ఎంఇఒలు దేవేందరరావు, ఎం.పద్మనాభరావులు కొనియాడారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న భవిత కేంద్రంలో గతంలో నిర్వహించిన వైద్య నిర్ధారణ శిబిరంలో అర్హులైన 13 మంది వికలాంగులకు ఆల్మీకో సంస్థ అందించిన ఉపకరాలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణపతిరావు, స్కూల్ చైర్మన్ చిన్నబాబు, సహిత ఉపాధ్యాయులు ఝాన్సీరాణి, శివప్రసాద్ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా పరిశీలన

ఇచ్ఛాపురం : మున్సిపాలిటీ పరిధిలో ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటిని కమిషనర్ ఎన్.రమేష్ మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు అమీన్ సాహెబ్‌పేటలో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. నీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటా మని, ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

శాస్త్రులపేటలో పారిశుధ్య పనులు

శ్రీకాకుళం రూరల్ : మండలంలోని పెద్దపాడు పంచాయతీ శాస్త్రులపేటలో మంగళవారం పారిశుధ్య పనులు చేపట్టారు. డ్రైయినేజీలో, రోడ్లపై పేరుకుపోయిన చెత్తా చెదారాలను ప్రొక్లెయినర్ తరలించారు. అనంతరం డంపింగ్ యార్డుకు తరలించారు.


సబ్జా పానీయాన్ని అందిస్తున్న మురళీమోహన్

సబ్జా పానీయం పంపిణీ

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

వేసవి తీవ్రత దృష్ట్యా చలువ చేసేందుకు సబ్జా పానీయాన్ని ఏర్పాటు చేసినట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్ అన్నారు. సరుబుజ్జిలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో నాలుగో రోజు విన్నూతనంగా సబ్జా పానీయాన్ని మంగళవారం బాటసారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్న పలువురికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు తులగాపు ధనుంజయ్, ప్రధాన కార్యదర్శులు పేడాడ రమణ, సతివాడ రామకృష్ణ, మురాల మిన్నారావు, కార్యకర్తలు బెండి నరేష్, పైడి కళ్యాణ్, నారాయణ, రమణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుపై అవగాహన

కొత్తూరు: మండలంలోని పారాపురంలో ఎఒ స్వర్ణలత, డివిజన్ ఎంటి సూర్యనారాయణ మంగళవారం వరి పంట ఎదలో నవధాన్యాలు సాగుపై అవగాహన కల్పించారు. పిఎండిఎస్ 8 రకాల పంటలతో 2.150 గ్రాములు పరిమాణం కలిగిన 60 కిట్లు తయారు చేయించారు. కార్యక్రమంలో భాగంగా ఈ కిట్లలో పెసలు, మినుములు, నువ్వులు, గోంగూర, తోటకూర, బెండ వంటి పంటలు ఎదలో వరి విత్తనాలతో పాటు కలిపి వేసకోవాలన్నారు. ఈ నవధాన్యాలతో కలుపు నివారించటానికి, భూమిలో సూక్ష్మ జీవులు వృద్ధి పెంచడానికి, వర్షాభావ పరిస్థితుల్లోనూ భూమిలో తేమ పట్టి ఉంచుతుంది. అలానే ఈ కిట్టు ధర రూ.200 మాత్రమేనని అన్నారు. ఈ కిట్లు స్థానిక రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో విఎఎ షణ్ముఖ, పూర్ణిమా, యూనిట్ ఇన్‌ఛార్జి రవి, ఐసిఆర్‌పిలు భూదేవి, ముఖలింగం, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆమదాలవలస : మండలంలోని ప్రకృతి వ్యవసాయంలో భాగంగా చేపేనపేట యూనిట్ పరిధిలోని నిమ్మతొర్లవాడలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవి ఆధ్వర్యాన నవధాన్య విత్తన కిట్లను తయారు చేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్ఎఫ్ఎ శ్రీనివాస్ మాస్టర్, ట్రైనర్ లక్ష్మీనాయుడు, మాజీ గ్రామ సర్పంచ్ వండాన ఉదయ్ కుమార్, విఎఎ రాజశేఖర్, సిబ్బంది తిరుపతిరావు, లక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.


ఆమదాలవలస : అవగాహన కల్పిస్తున్న సిబ్బంది